

# నవభూమి హైదరాబాద్

14 ఏప్రిల్,2025 సోమవారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in

# సన్నబియ్యం పేరుతో పేదల్ని మోసం చేస్తున్నారు

❑ ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్ ఏప్రిల్ 13, నవభూమి ప్రతినిధి: సన్నబియ్యం పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. పేదలకు సన్నబియ్యం పేరుతో 40 శాతం నూకలే ఇస్తున్నారని ఆగ్రహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకులాలకు ఏ విధంగా నూకలు లేని సన్నబియ్యం ఇచ్చామో, అదే విధంగా కాంగ్రెస్ హామీ మేరకు అర్హులందరికీ స్వచ్ఛమైన బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో మాజీ మంత్రి సమావేశం అయ్యారు. ఈనెల 27న వరంగల్ వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రజలు విసిగిపోయారు..!**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.." దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి అధ్వానంగా మారింది. జాకీలు పెట్టి లేపినా లేచే పరిస్థితిలో ఆ పార్టీ లేదు. తెలంగాణలో ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో అంతే స్పీడ్?గా ఓడిపోయింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తర్వాత ప్రభుత్వ ఆస్తులు అమ్ముకోవడానికి, కుదవపెట్టడానికి వీలులేకుండా పోయింది. రేవంత్ పాలనపై ప్రజలు విసిగిపోయారు. వ్యాపారాలు నడవడం పేదని వ్యాపారులు వాపోతున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇళ్లు, షాపులు కిరాయికి దొరికేవి కావు. ఇప్పుడు ఎక్కడ చూసినా టూ లెట్ బోర్డులు కనపడుతున్నారు. దేవుడిపై ఒట్టు పెట్టి ఆయన్నే మోసం చేసిన వ్యక్తి రేవంత్.

**భూముల తనఖా నిజం కాదా..?**

రుణమాఫీ విషయంలోనూ రైతులను కాంగ్రెస్ మోసగించింది. ఓ మండలంలో 5,100 మందికి రుణమాఫీ అయితే మరో 7,300 మందికి కాలేదు. కేసీఆర్ ప్రభుత్వంలో కరోనా కాలంలోనూ రైతు బంధు ఇచ్చారు. కానీ, రూ.14వేల కోట్ల రైతు బంధు ఎగ్గొట్టి అసంపూర్తిగా రుణ మాఫీ చేసింది కాంగ్రెస్ సర్కార్. రైతులు చెట్లు నరికితే కేసులు పెట్టినప్పుడు మరి 400 ఎకరాల్లో చెట్లు నరికిన రేవంత్ రెడ్డిపై పెట్టరా?. కంచె గచ్చిబౌలి భూములు 400 ఎకరాలను కుదవపెట్టి ముఖ్యమంత్రి రూ.10 వేల కోట్లు అప్పులు తెచ్చారు. రూ.170 కోట్ల లంచం ఇచ్చి మరీ అప్పులు తెచ్చారు. ప్రశ్నిస్తే భూములు తనఖా పెట్టలేదని బుకాయిస్తున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం అప్లికేషన్ పెట్టా. త్వరలోనే పూర్తి వివరాలు తెలుస్తాయి. నాటి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లిస్తే.. నేటి ప్రభుత్వం వారిని ఇబ్బందులు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో ఎవ్వరూ సంతోషంగా లేరు.

**ఎంతో ప్రత్యేకం..**

ఈనెల 27 వరంగల్ సభను విజయవంతం చేయాలి. ఎన్నికల వేళ తప్ప పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ పెద్ద మీటింగ్?లు పెట్టలేదు. ప్రస్తుతం నిర్వహించే వరంగల్ సభ ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఈ సమావేశానికి ప్రతి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు స్వచ్ఛందంగా వస్తామని అంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి లక్ష మంది హాజరు కావాలి. నాయకులు సమావేశానికి కార్లలో రాకుండా కార్యకర్తలతో బస్సుల్లోనే రావాలి. సభకు వచ్చిన కార్యకర్తలను ఇంటి వరకూ సురక్షితంగా చేర్చే బాధ్యత వారిదే. మహిళా కార్యకర్తలు, నాయకురాళ్లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశాం. వచ్చిన ప్రతి కార్యకర్త సభకు హాజరుకావాల్సిందే. ఈ సభ ఎంతో

# సందిగ్ధంలో ఎలివేటెడ్!



హైదరాబాద్ ఏప్రిల్ 13, నవభూమి ప్రతినిధి: నార్త్ సిటీ ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూములు ఇవ్వాలంటే తమ షరతులు అంగీకరించాల్సిందేనని రక్షణ శాఖ చెబుతోంది. జేబీఎస్ నుంచి శామీర్‌పేట్, ప్యారడైజ్ నుంచి డెయిరీ ఫాం మార్గాల్లో దాదాపు 18 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును చేపట్టేందుకు హెచ్ఎండీఏ శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో రక్షణ శాఖ భూములతోపాటు, ప్రైవేటు ఆస్తుల సేకరణకు చర్యలు చేపట్టింది.

భూసేకరణ బాధ్యతలను మేడ్చల్, హైదరాబాద్ జిల్లా యంత్రాంగానికి అప్పగించింది. అయితే ఇటీవల భూముల బదలాయింపునకు తీసుకోవాల్సిన చర్యలపై హెచ్ఎండీఏ, రక్షణ శాఖల మధ్య జరిగిన సమావేశంలో%% రక్షణ శాఖ అధికారులు పలు షరతులను ప్రతిపాదించినట్లుగా తెలిసింది. వాటికి హెచ్ఎండీఏ ఆమోదిస్తే గానీ, భూముల బదలాయింపు ప్రక్రియను చేపట్టేది లేదని తెలిసింది. ఇందులో ప్రధానంగా రక్షణ శాఖ కోల్పోతున్న ఆస్తులకు సమానంగా భూములు ఇవ్వడంతోపాటు, కూల్చివేసే నిర్మాణాలను కూడా కట్టి ఇవ్వాల్సిందేనంటూ షరతులు పెట్టినట్లుగా వెల్లడైంది.

ఈ క్రమంలో ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారింది. రక్షణ శాఖ సూత్రప్రాయంగా తొలుత భూములు ఇచ్చేందుకు అంగీకరించింది. కానీ ఆ తర్వాత భూముల బదలాయింపునకు పెడుతున్న కొర్రీలతో కొత్త సమస్యలు వస్తున్నాయి. ఇప్పటికే కోల్పోతున్న భూమికి పరిహారంగా ఒకేచోట అంతకు సమాన విలువైన భూమిని అందించాలనే నిబంధనతోనే ఇప్పటికీ భూసేకరణ ముందుకు సాగలేదు. తాజాగా ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చేందుకు రక్షణశాఖ అధికారులు పెడుతున్న షరతులు ప్రాజెక్టు పురోగతిని మరింత సందిగ్ధంలో పడవేసినట్లు తెలుస్తోంది.

**రక్షణ శాఖ విధించిన షరతులు..!**

భూముల బదలాయింపునకు రక్షణ శాఖ విధించిన షరతుల్లో ప్రధానంగా జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ మార్గంలో రక్షణ శాఖకు చెందిన రెండు భారీ రిజర్వాయర్లు, మరికొన్ని కట్టడాలు, భవంతులు కోల్పోతున్నట్లుగా తెలిసింది. వీటికి పరిహారంతోపాటు, అదే తరహాలో వేరేచోట వాటిని నిర్మించాలనే ప్రతిపాదన తెరమీదకు వచ్చినట్లుగా తెలిసింది. పరిహారంతోపాటు, తాజా ప్రతిపాదనలకు అంగీకరిస్తేనే ప్రాజెక్టు కోసం అవసరమైన 110 ఎకరాలకు పైగా భూమిని ఇవ్వాలనే రక్షణ శాఖ ప్రతిపాదనతో ఇప్పుడు హెచ్ఎండీఏ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. వెడల్పు తగ్గించాలంటున్న స్థానికులు ఇప్పటికే ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఆస్తుల సేకరణ వ్యవహారం కోర్టుల్లో చిక్కుకుని ముందుకు సాగడం లేదు. ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసి 4 నెలలు గడుస్తున్నా 50శాతం కూడా ఆస్తుల సేకరణ పూర్తికాని పరిస్థితి ఉంది.

# బాలనగర్‌లో ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం ప్రాణం తీసింది

- ❑ వేగంగా వెళుతున్న ద్విచక్రవాహనాన్ని అడ్డగించిన ట్రాఫిక్ పోలీసులు
- ❑ అదుపుతప్పి కిందపడిన వాహనదారుడి తలపై నుండి వెళ్లిన ఆర్టీసీ బస్సు
- ❑ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన ద్విచక్రదారుడు
- ❑ రోడ్లపై నిరసన తెలుపుతూ ధర్నా చేపట్టిన స్థానికులు, వాహనదారులు



కూకట్‌పల్లి, ఏప్రిల్ 13, నవభూమి ప్రతినిధి: ట్రాఫిక్ నియమాలు అమలు చేయాల్సిన వారు, నియమాలను పాటించకుండా వాహనదారుల ప్రాణాలు తీస్తున్న ఘటన బాలనగర్‌లో చోటుచేసుకుంది. చలానా రాయడం కోసం రన్నింగ్‌లో ఉన్న ద్విచక్రవాహనాన్ని అడ్డగించిన ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం ఓ అమాయకుడి బతుకును బలితీసుకుంది. వివరాల్లోకి వెళ్తే...కార్పెంటర్ గా పనిచేస్తున్న జోషిబాబు(35) రోధమేస్త్రినగర్, షాపూర్‌నగర్ లో నివాసముంటాడు. ఆదివారం మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో తన స్ప్లెండర్ బైక్‌పై పంజాగుట్ట వెళ్లేందుకు బయలుదేరాడు. ఐడీపీఎల్ టౌన్‌షిప్ మెయిన్ గేట్ వద్దకు చేరుకున్న సమయంలో బాలనగర్ ట్రాఫిక్ పోలీసులు చాలానా పేరుతో అకస్మాత్తుగా అడ్డగించారు. వాహనం పూర్తిగా



ఆగకముందే ఆపేందుకు ప్రయత్నించగా వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయింది. అదే సమయంలో వెనక వస్తున్న ఆర్టీసీ బస్సు అతని తలపై నుండి వెళ్లింది. దీంతో తీవ్ర గాయాలతో జోషి బాబు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన చూసిన స్థానికులు, ఇతర వాహనదారులు ఆగ్రహంతో రోడ్డుపైకి వచ్చి ధర్నాకు దిగారు. పోలీసులకు, వాహనదారులకు మధ్య తీవ్ర సంఘర్షణ చోటు చేసుకోవడంతో, ఒక దశలో అదుపు అదుపుతప్పగా పోలీసులు లాఠీలకు పని చెప్పారు. చలానా రాయడమే పనిగా పెట్టుకున్న పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ మృతి జరిగిందని వాహనదారులు ఆరోపించారు. వాహనాలను సురక్షితంగా ఆపే ప్రక్రియ కూడా తెలియని పోలీసుల చేతిలో ప్రజల ప్రాణాలు ఎలా సురక్షితంగా ఉంటాయని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పోలీసులకు రెవెన్యూ లక్ష్యాలే ముఖ్యమైపోయాయని...అందుకే ట్రాఫిక్ భద్రతను పట్టించుకోవడం మానేశారని విమర్శించారు. ఈ ఘటనతో బాలనగర్-నర్సాపూర్ ప్రధాన రహదారిలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై మృతుని సోదరుడు నాగ ఫణీంద్ర ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు స్పందించి, బాలనగర్ ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ గోపి పై బిఎన్ఎస్ 304 ఏ సెక్షన్ ప్రకారం నిర్లక్ష్యంగా మానవ ప్రాణాన్ని హరించడంపై కేసు నమోదు చేశారు



విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందివ్వాలి 2

# డా. మణి మణి ఆనంద్ కుమార్‌కు ఉగాది స్పెషల్ నేషనల్ కళాజ్యోతి అవార్డ్ 2025 ప్రదానం



**ఖైరతాబాద్ ఏప్రిల్ 13 (నవభూమి ప్రతినిధి)-** రవీంద్ర భారతి హైద్రాబాద్ తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జ.సి.ఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజు నిర్వహించిన ఈ కార్యక్రమం ఉగాది పురస్కారాలు మరియు బాబు జగజీవన్ రావు జయంతి ఉత్సవాలు డాక్టర్ బి.ఆర్ ఆబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా విజన్ నేషనల్ బుక్ రికార్డ్ 2025 అవార్డుల ప్రదానం ఈ కార్యక్రమం లో ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా నుండి అన్నదాత రక్తదాత సామాజిక సేవ కార్యకర్త విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డు.గ్రహీత శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కూమార్కు వివిధ సామాజిక సేవ రంగంలో అందిస్తున్న నిస్వార్థ విశిష్ట సేవలను ఈ సంస్థ వారు గుర్తించి ఉగాది మహనీయుల ప్రత్యేక అవార్డ్ నేషనల్ కళా జ్యోతి అవార్డ్ 2025 తో పాటు ఘనంగా సన్మానం సత్కారం ప్రముఖల చేతుల మీద గా తిసుకొవడం జరిగింది నేషనల్ కళా జ్యోతి అవార్డు గ్రహీత మణి ఆనద్ కూమార్ మాట్లాడుతు గత ఇరవై సంవత్సరాలుగా నిస్వార్థతంగా ఈ సేవా కార్యక్రమాల ను చెస్తుతునదుక నాకు ఈ అవార్డు తీసుకోవడం నా పై మరింత బాధ్యత పెరిగిందని భావిస్తు మీరు ఇచ్చిన ఈ ప్రోత్సాహం తో భవిష్యత్లో కూడా ఈ సేవా కార్యక్రమాల కొనసాగిస్తానని ఈ సందర్భంగా తెలియ చెస్తుతున ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ శ్రీనివాస రాజు గద్దర్ కూతురు వేనేల దైవాఘన శర్మ తదితరులు పాల్గొన్ని వివిధ రంగాల వారికి ఉగాది పురస్కారలుఅందజేశారు చిన్నారుల సాంస్కృతిక నాట్య నృత్య ప్రదర్శన చేశారు

# ఇంజెనియం స్కూల్‌ను ప్రారంభించిన దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, శంభీపూర్ కృష్ణ



**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 13 (నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ లోని సాయి బాలాజీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంజెనియం స్కూల్ ను ప్రారంభించిన దుండిగల్ నాయకులుశంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఉప్పరి బాల కృష్ణ, నాయకులు కుంట్ల నందు, అశోక్, శ్రీశైలం యాదవ్, నిర్వాహకులు సురేందర్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత ఆదివాసి ఫోరం జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**గుండాల ఏప్రిల్ 13 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం శెట్టిపల్లి గ్రామంలో నీ అల్లూరి సీతారామరాజు సెంటర్లో ఏప్రిల్ 25న ఏఐటిఎఫ్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పొస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం ఏఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం మాట్లాడుతూ ఈనెల 25న భద్రాచలంలో ఏఐటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని, దీనికి ఆదివాసి గూడాలలోని ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసి యువకులు మహిళలు విద్యావంతులు పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది

# ఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

■ పాల్గొన్న జిల్లా అధ్యక్షులు హరివర్దన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 13: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా 26, 30, 31, 32, 33వ వార్డులలో జిల్లా అధ్యక్షులు హరివర్దన్ రెడ్డిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరి వర్దన్ రెడ్డి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్మన దేశప్రజలను అవమానపరిచినట్లే అన్నారు. బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. బిజెపి అసమర్ధ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో బస్తి నుండి బజారు వరకు జై బాపు. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.డివిజన్నాయి,మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి,జగదీష్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, అంజాద్, లక్ష్మణ్, శ్రీనివాసరావు, యువ కిరణ్ రెడ్డి, నాగిరెడ్డి, సాయికుమార్,వర్మ,మురళి గార్లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

# బాబాసాహెబ్ రాజ్యాంగం కలలు కలగానే మిగిలి పోయాయా?



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 13 (నవభూమి ప్రతినిధి) :**హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్%-%2022లో భారత్ 193 దేశాల్లో 134వ స్థానంలో నిలవడం దిగ్భ్రాంతికరమైన విషయం. ప్రపంచంలోని అత్యధిక యువత భారతదేశంలోనే ఉన్నా, వారి నైపుణ్యాలను వినియోగించుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. నైపుణ్యాభివృద్ధి, సమానావకాశాల కల్పన వంటి రాజ్యాంగబద్ధమైన అంశాల్లో అమలు లేనిది ఆందోళనకరం. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ కలలు కన్న సమానతా సమాజం ఇంకా దూరమే. అగ్రవర్ణాల నుంచి అనేక అవమానాలు ఎదుర్కొన్న అంబేద్కర్, కోలంబియా మరియు లండన్ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య పొందుతూ, అణగారిన వర్గాలకు దిక్సూచి అయ్యారు. 1927 మహాద్ చెరువు పోరాటం ద్వారా కుల అసమానతలపై ఘాటుగా పోరాడారు. భారత రాజ్యాంగం, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం నిర్మితమైన గొప్ప పత్రం. ఇది కౌటిల్యుని అర్థశాస్త్రం, మనుస్మృతి వంటి పూర్వ గ్రంథాలకు ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. అయినప్పటికీ, దీన్ని అనుసరించకుండా, రాజకీయ పార్టీలు తమ స్వార్థాల కోసమే దీన్ని ఉపయోగించుకోవడం విచారకరం. రాజ్యాంగాన్ని ఇప్పటి వరకు 104 సార్లు సవరించినా, బహుజన వర్గాల ప్రగతిలో పెద్ద మార్పు కనిపించడం లేదు.

ఆర్టికల్ 15 ప్రకారం మతం, కులం, లింగం ఆధారంగా వివక్ష నిషిద్ధం. ఆర్టికల్ 17 ప్రకారం అస్పృశ్యత రద్దు. అయినా కొన్ని రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలపై దాడులు, వివక్షలు కొనసాగుతున్నాయి. గ్రామీణ భారత్‌లో అక్షరాస్యత ఇంకా 60 శాతం దాటలేదు. నిరుద్యోగం, అవినీతి, సామాజిక అసమానతలు ప్రజల జీవితాలను దుఃఖంలోకి నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రిజర్వేషన్లపై బీజేపీ నేతల వ్యాఖ్యలు, రాజ్యాంగం సవరణల దిశగా చర్చలు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. లౌకికత్వాన్ని దెబ్బతీసే విధంగా మతపరమైన దాడులు దేశ ఆత్మకు తూట్లు పొడుస్తున్నాయి. డా. అంబేద్కర్ తన ఆలోచనల్లో విద్యా విప్లవం, భూ సంస్కరణలు, ఆర్థిక సమానత్వం ద్వారా సామాజిక మార్పును కలగాలన్నదే ఆశయంగా పెట్టుకున్నారు. కానీ ఈ రోజు బహుజనుల మధ్య ఉన్న అనైక్యత, కుల, మత రాజకీయాల వల్ల వారు అధికారానికి దూరమవుతున్నారు. అంబేద్కర్ ఆశించినట్టుగా మనిషిని మనిషిగా చూడడం మానవత్వమని గుర్తించాలి. ఆయన రాసిన రాజ్యాంగం కేవలం చట్టపుస్తకాలకే పరిమితం కాక, ప్రజల మనస్సుల్లోకి చేరేలా ప్రజాప్రేరణాత్మక ఉద్యమాలు జరగాలి. దీనిలో భాగంగా మేధావులు, ఉద్యోగులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు ముందుకు రావాలి. అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుంది.

**ఎర్రవెల్లి జగన్**
**(డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ పురస్కార్ అవార్డు గ్రహీత),**
**జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ.**
**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా**

# ట్రస్మా మేడ్చల్ జిల్లా కమిటీ ఎన్నిక

■ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీకాంత్ రెడ్డి , బిర్రు ఆంజనేయులు




**కూకట్‌పల్లి, ఏప్రిల్ 13, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం శామీర్ పేట లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులుగా కాప్రా మండలానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా మేడ్చల్ చెందిన గిరిబాబు లను ఎన్నుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, హనుమంత్ రెడ్డి, రాంనర్సయ్య లు హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎన్నికల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం పై నిరంతరం పాటుపడతామన్నారు. మునుముందు మన ముందు ఎన్నో సమస్యలు ఎదురు కాబోతున్నాయని స్పష్టం చేశారు. వాటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా రాంచందర్, రాంరెడ్డి, సత్యారెడ్డి లు వ్యవహారించారు.

## హనుమాన్ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 13 ఏప్రిల్-** ఈరోజు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి జన్మదిన మహోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి దేవాలయము నందు స్వామి వారి జన్మదిన ఉత్సవాల సందర్భంగా అయ్యప్ప కాలనీలోని హయత్ నగర్ గ్రామంలోని భక్తులందరూ హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగినది ఇందులో భజన కార్యక్రమం కూడా జరిగినది పాల్గొన్న కళాకారులు సూధం కేశవులు సాగర్ బుడిగే వెంకటేశం గౌడ్ గజ్జి వెంకటేశ్ యాదవ్ చెన్నమోని కృష్ణ అండ్ బ్రదర్స్ మహిళా సోదరీమణులు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని దిగ్విజయం చేసినారు

## రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టుగా అవార్డు అందుకున్న గిలకత్తుల శ్రీనివాస్-

### సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** 12: ఏప్రిల్ శనివారం విజయవాడలో గల తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కన్నులపండుగగా ఘనంగా జరిగిన ఉగాది అవార్డులు ప్రధానోత్సవంలో సుప్రీం కోర్ట్ 48వ మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతులు మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును అందుకోవటం జరిగింది ఈఅవార్డును నామిత్రుల సమక్షంలో అందుకోవటం చాలా సంతోషంగా ఉంది అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు నాగరాజు మృతిపై వడ్డేపల్లి సంతాపం

**కూకట్‌పల్లి, ఏప్రియల్ 13, నవభూమి ప్రతినిధి:** కూకట్‌పల్లిలోని రాందేవ్ రావు హాస్పిటల్‌లో గత నెల రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు నాగరాజు శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆదివారం ఉదయం హాస్పిటల్‌ను సందర్శించారు. మార్చురీలో ఉన్న నాగరాజు పార్థివదేహాన్ని చూసిన ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాగరాజు గతంలో పలు పత్రికలు, టీవీ ఛానళ్లలో పాత్రికేయుడిగా పనిచేశారని, పాత్రికేయ రంగంలో ఆయనకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆయన మృతిపై రాజేశ్వరరావు సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు



# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందివ్వాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- మన్నెగూడలో కిడ్జీ ప్రీస్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే







**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13 (నవభూమి ప్రతినిధి):** ప్రాథమిక తరగతుల నుండే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందివ్వాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలో కిడ్జీ ప్రీస్కూల్ ను ఆయన నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పాఠశాల నుంచి ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన పద్ధతులతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివ కుమార్, కొత్త కుర్మ శివకుమార్, కిడ్జీ ప్రీస్కూల్ యాజమాన్యం సామ భీమ్ రెడ్డి, సామ మహిపాల్ రెడ్డి, సామ వరుణ్ రెడ్డి, సామ అనుష్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో కొనసాగుతున్న

# జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా హాజరైన కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, పార్టీ ఇన్చార్జి బండి రమేష్






**కూకట్ పల్లి, ఏప్రియల్ 13, నవభూమి ప్రతినిధి :** నియోజకవర్గంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ నేతృత్వంలో కార్యకర్తలు ఐక్యంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, రాజ్యాంగ మూలసూత్రాన్ని మార్చాలనే ఆలోచన అవివేకమని అన్నారు. లోక్‌సభలో గాంధీ, అంబేడ్కర్‌ల గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని మార్చాలన్న బీజేపీ వైఖరిని ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి, విటల్ రెడ్డి, జమీర్, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్ రెడ్డి, బర్కత్ అలీ, నరసింహ, మహిళా నేతలు, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 13:(నవభూమి ప్రతినిధి)** ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ లలితహాస్పిటల్వారుఏర్పాటుచేసినటువంటి ఉచిత మెడికల్ క్యాంపుకు విశేషమైన స్పందన వచ్చిందని ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజుల రామారంలో గల లెనిన్ నగర్ లో మహేష్ గౌడ్ ఏర్పాటు చేసినటువంటి ఉచిత మెడికల్ క్యాంపు కి చాలా ఆదరణ లభించింది అని తెలియజేసిన పున్నారెడ్డి. పేషెంట్లు మాట్లాడుతూ ఉచితంగా చెకింగ్ తో పాటు ఉచిత మందులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు.లి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి ,శ్యామ్, లాల్ మహమ్మద్, దండే రాజు , మరలింగ ,పవన్ , శ్రీనివాస్ గౌడ్,ఆస్టాక్ ఇంటీరియర్ ఎండి వెంకట సాయి , మనోజ్ ,రోహిత్, సాయి , స్వరూప్ ,వంశీ ,శ్రీకాంత్ పాల్గొన్నారు.



# మరకత గణపతి దేవాలయం నవమ వార్షికోత్సవాలను విజయవంతం చేయండి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 13:** ప్రపంచంలోనే అరుదైన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజీ గూడ సికింద్రాబాద్ మరకత శ్రీ లక్ష్మీ గణపతి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు 16 -4 -20 25 నుండి 18 -4 -20 25 వరకు మూడు రోజులు జరుపుటకు సకల ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవస్థానంలో అంగరంగ వైభవంగా సభక్తి పూర్వకంగా జరిగే నవమ వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఆహ్వానం పలుకుతున్నామని ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు ఈ మూడు రోజుల బ్రహ్మోత్సవాలలో అనేక రకమైన హెూమాలు నిర్వహిస్తారని ఈ మూడు రోజులు పాల్గొనే భక్తులు 18,000 ముందుగానే చెల్లించి గోత్రనామాలతో ఆలయంలో సంప్రదించాలని ఆయన భక్తులను కోరారు వారికి మరకత గణపతి లాకెట్టు సిల్వర్ డాలర్ మహా ప్రసాదంగా ఉచితంగా ఇస్తారని చెప్పడం జరిగింది. శుభ ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయండి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 13:** బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న నిర్వహించే రజితోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మల్కాజ్గిరి నియోజకవర్గం స్థాయి సన్నాక సమావేశానికి అల్వాల్ నుండి కార్యకర్తలతో బయలుదేరారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హాజరవుతారని అని చెప్పారు . చలో వరంగల్ రజతోత్సవ సభ సన్నహాక సమావేశం మల్కాజిగిరి లక్ష్మీ సాయి గార్డెన్ కు బి ఆర్ ఎస్ కార్యకర్తలతో బయలుదేరిన అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆమె మాట్లాడుతూ మల్కాజ్గిరి సభకు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న తరుణంలో అల్వాల్ సర్కిల్ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి యాదగిరి గౌడ్ చంద్రశేఖర్ ప్రేమ్ కుమార్ డోలి సుధీర్ సంతోష్ సాజిద్ లోకేష్ పాల్గొన్నారు

# జైత్ర హాస్పిటల్ ప్రారంభం

**మేడ్చల్ - ఏప్రిల్ 13:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ పట్టణంలోని. జైత్ర హాస్పిటల్ ఓపెనింగ్ విచ్చేసిన. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ జై భీమ్ సేవా సంఘం. రాష్ట్ర అధ్యక్షులు. నరేంద్ర మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎండి కమలుద్దీన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేత్రి విజయ్ కుమార్ . మండల అధ్యక్షుడు ఎండి రహీం పాష. మేడ్చల్ ప్రధాన కార్యదర్శి ఏర్పులహరి. మేడ్చల్ కోఆర్డినేటర్ గద్దం వెంకటేష్. మేడ్చల్ మండల ఆర్గనైజర్ యాదగిరి పాల్గొన్నారు




# అవోపా మేడ్చల్ జిల్లా శాఖ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఈటెల, వడ్డేపల్లి రాజేశ్వరరావు

- అవోపా వంటి సంస్థలు ఆర్యవైశ్యుల అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తున్నాయి



**కూకట్ పల్లి, ఏప్రియల్ 13 నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఆర్యవైశ్య అధికారులు, ప్రొఫెషనల్స్ అభ్యున్నతికి కృషిచేస్తున్న అవోపా సంస్థ మేడ్చల్ జిల్లా శాఖ సంస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన పెండ్యాల నాగరాజు అధ్యక్షతన ఏర్పడిన జిల్లా కమిటీ ఆహ్వానం మేరకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు గౌరవ అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వారు నూతన కమిటీ సభ్యులకు




అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, అవోపా వంటి సంస్థలు ఆర్యవైశ్యుల అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తున్నాయని, ఈ సంఘం ప్రతిష్టను మరింత పెంచేలా నూతన కార్యవర్గం బాధ్యతాయుతంగా ముందడుగు వేయాలన్నారు. ఒక్క ఆర్యవైశ్యుల అభివృద్ధికే కాదు, సమాజంలోని పేద వర్గాలకు సైతం సహాయంగా నిలవాలనే సంకల్పంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, వివిధ శాఖల నుంచి వచ్చిన ఆర్యవైశ్య ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అవోపా రాష్ట్ర స్థాయిలో చేస్తున్న సేవా కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే లక్ష్యాలు, జిల్లాల వారీగా విస్తరిస్తున్న కార్యకలాపాలపై కూడా సభలో చర్చ జరిగింది.

# సరసమైన ధరలలో మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేరుస్తాం

- ఎస్వీ కన్ స్ట్రక్షన్స్ చైర్మన్ ఉప్పల వెంకటేష్
- ఆదిభట్లలో ఎస్వీ కన్ స్ట్రక్షన్స్ స్కైలైన్ అపార్ట్మెంట్ భూమి పూజ



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13 (నవభూమి ప్రతినిధి):** సామాన్యునికి అందుబాటులో సరసమైన ధరల్లో సొంతింటి కలను నెరవేర్చేందుకు తమ సంస్థ కృషి చేస్తున్నదని తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ, ఎస్వీ కన్ స్ట్రక్షన్స్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగ్లూరులో ఎస్వీ కన్ స్ట్రక్షన్స్ సంస్థ నూతనంగా నిర్మించనున్న స్కై లైన్ ఇంపీరియల్ అపార్ట్మెంట్ భూమి పూజ, బ్రోచర్ లాంచ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, సంస్థ ప్రతినిధులు, బ్యాంకర్లు, పెట్టుబడిదారులతో కలిసి బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరం శరవేగంగా విస్తరిస్తోందని అన్నారు. ఇప్పటికే హైదరాబాద్ పడమర భాగంలో అనేక సంస్థలు, సెజ్ ల ఏర్పాటుతో సామాన్యులు ఇళ్లు కొనలేని పరిస్థితి ఉన్నదని చెప్పారు. ఉమ్మడి రంగారెడ్డి



జిల్లాలో ఈ ప్రాంతం అత్యంత వేగంగ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక్కడ రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంటున్నదని తెలిపారు. ప్రస్తుతం సామాన్యులు ఇళ్లు కొనగలిగెందుకు ఈ ప్రాంతం అన్నివిధాలా అనుకూలంగా ఉన్నదని, అందుకు అనుగుణంగా సరసమైన ధరల్లో సామాన్యుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తమ సంస్థ కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ, రేరా నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన పటిష్టమైన విల్లాలు, అపార్ట్మెంట్ లు నిర్మించి సామాన్యులకు అందుబాటులో పెడుతున్నట్లు తెలిపారు. తన సొంత ట్రస్ట్ ఉప్పల ఫౌండేషన్ ద్వారా తలకొండపల్లిలో అనేక సేవ కార్యక్రమలు నిర్వహిస్తున్నమని, పేద, మధ్య తరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కల సాకారానికి కృషి చేశామని, అనేక ప్రాంతాలలో ఇప్పటికే వేల కుటుంబాలకు అతి తక్కువ ధరలకు ఇళ్లు, ప్లాట్స్ అందజేశామని చెప్పారు. ఆధిబాట్ల, ఉప్పల్, నాగోల్, కర్మన్ ఘాట్, సైదాబాద్ ప్రాంతాలలో విల్లాస్, ప్లాట్స్ పేద ప్రజలకు సరసమైన అతి తక్కువ ధరలకు నిర్మించి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ కన్ స్ట్రక్షన్స్ మార్కెటింగ్ సిబ్బంది, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు కొనసాగిద్దాం: సీపీఎం

**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రియల్ 13:** మహానీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగిద్దామని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు అన్నారు.మహాత్మా జ్యోతి రావ్ పూలే,అంబేద్కర్ మహానీయుల జయంతుల వారోత్సవాల సందర్భంగా మండలంలోని మామునూరు గ్రామ సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు సగ్గుర్తి సంజీవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహనీయుల చిత్రపటానికి పూలమాల లువేసి ఘననివాళులర్పించారు. ప్రభాకర రావు మాట్లాడుతూ మహనీయులను స్మరిస్తూ నిరంతరం వారి స్ఫూర్తిని కొన సాగించాలని పిలుపునిచ్చారు.పరమత సహనం విరాజిల్లిన భరతభూమిపై అస హనం,మతవిద్వేషాలు చెలరేగుతున్నాయ నిదళితులు,మైనారిటీ, మహిళలు,ఆది వాసీల మీద నిరంతరం దాడులు చేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని, ఒక వైపు పూలే,అంబేద్కర్ ఆలోచనాస్ఫూర్తిని కొనసాగిస్తున్నాం అంటూవాటికి విరుద్ధం గా అసమ్మతిని ప్రకటించే,ప్రశ్నించే సామా జిక ఉద్యమకారులు,కమ్యూనిస్టులపై, కవులపై,కళాకారులపై ,జర్నలిస్టులపై, కిడ్నాప్లకు,భౌతిక దాడులకు,హింసకు పాల్పడటం అంబేద్కర్,పూలే ఆలోచన లకు విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. విభిన్న సంస్కృతులకు నిలయమైన భారతదేశంలో ఏకమత సంస్కృతిని వ్యాప్తి చేయడానికి బిజెపి తహతలాడు తుందని విమర్శించారు.బీసీ కులగణన చేపట్టాలని దేశవ్యాప్తంగా బిజెపి మినహా అన్ని పార్టీలుప్రజాసంఘాలు పౌరసమాజం నిలదీస్తుంటే బిజెపిమాత్రంకనీసం ఆ వైపు గా ఆలోచన..

# ఫిరోజ్‌గూడలో బస్తీ బాటలో భాగంగా చాయ్‌పే చర్చ

### కార్యకర్తలతో కలిసి సమస్యలు తెలుసుకున్న వడ్డేపల్లి



**కూకట్‌పల్లి, ఏప్రియల్ 13, నవభూమి ప్రతినిధి :** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం బాలానగర్ డివిజన్‌లోని ఫిరోజ్‌గూడలో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి రూప నివాసం వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన కార్యకర్తలతో కలిసి బస్తీలో ఉన్న సమస్యలను తెలుసుకుని, త్వరలోనే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి, డివిజన్ సీనియర్ నాయకుడు రమేష్, అధ్యక్షుడు డాక్టర్ కిరణ్, డివిజన్ నాయకులు ఎడ్ల అనిల్,రూప,పలువురు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# వక్ఫ్ బిల్లుపై ముస్లిం సంఘాల ఆందోళన

### నిరసన కార్యక్రమానికి భారీగా తరలిన బోడుప్పల్ ముస్లింలు



**మేడిపల్లి, నవభూమి, ఎప్రిల్ 13–** వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ముస్లింలు, ముస్లిం సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం హైదరాబాద్ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. హిమాయత్ నగర్, లిబర్టీ మీదుగా నిర్వహించిన భారీ ర్యాలీలో బోడుప్పల్ ముస్లింలు ర్యాలీగా బయలుదేరి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వక్ఫ్ చట్టంతో వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికి, ముస్లింల మనోభావాలను దెబ్బతీసేందుకే బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ బిల్లు చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయా సంఘాల నేతలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్, మొహబూబ్ అలీ, అలీం, షఫీ, ఖాదర్,హమీద్, పాషా, మన్నన్, ఉరూజ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రాన్ని ప్రారంభించిన: మధురా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాగిపిండి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ – ఏప్రిల్ 13:(నవభూమి ప్రతినిధి)** రామంతపూర్‌లో మధురా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధురా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాగిడి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజ్, సంతోష్ కరిపె, పంగ మహేందర్ రెడ్డి, హరీష్, శివ తదితరులు పాల్గొనడం జరిగినది



# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- యాచారంలో సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వల పనులకు శ్రీకారం







**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13 (నవభూమి ప్రతినిధి):** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. యాచారం మండల పరిధిలోని మల్కీజ్ గూడ, నందివనపర్తి, ధర్మనగూడ గ్రామాల్లో సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వల నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా నందివనపర్తి గ్రామంలోని ఓంకారేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అరకొర నిధులు మంజూరు చేయడంతో పలు పథకాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని చెప్పారు. వాటిని గుర్తించి అంచలంచెలుగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎన్నో అభివృద్ధి పనులు సైతం నిధుల కొరతతో పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. వాటిని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, తాగునీరు, విధి దీపాలు, అంతర్గత మురుగుకల్వ వ్యవస్థ పటిష్టం చేయడంతో గ్రామాలు అభివృద్ధి పాటలో నడుస్తాయని చెప్పారు. అధికారులతో సమీక్షలు నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తిస్తున్నామని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ వ్యవస్థాపకులు సంఘం సత్తయ్య విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్క నరసింహ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు కంబాలపల్లి ఉదయశ్రీ, విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ కొంగరి యాదగిరి, యూత్ సభ్యులు, అడ్వకేట్ ముక్తాల యాదయ్య గౌడ్, ముక్తాల వెంకటేష్ గౌడ్, ప్రవీణ్, బ్రహ్మచారి,రవీంద్ర చారి, యాదయ్య గౌడ్, ఓరుగంటి పండరి గౌడ్, గ్రామస్తులు న్యాయవాదులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రేపు ముక్తార్ పాషా స్థూపావిష్కరణ

**టేకులపల్లి ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు, ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి అమరుడు ఎస్కే ముక్తార్ పాషా స్థూపావిష్కరణ, బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం టేకులపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ మాట్లాడుతూ ముక్తార్ పాషా మారుమూల ఏజెన్సీ మండలమైన గుండాలలో 1962లో పోలీస్ పటేల్ ఇంటిలో జన్మించారని, మధ్యతరగతి కుటుంబం అయినప్పటికీ తను చదువుతున్న సమయంలో విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై, విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్యులో చేరారని అన్నారు. అంచలంచెలుగా ఎదుగుతూ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులుగా, ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ, కరోనాతో మరణించారని, ఆయన మరణం కార్మిక వర్గానికి తీవ్ర లోటని అన్నారు. పాషా ఆశయాలను కొనసాగిస్తూ ఆయన కన్న కలలను నిజం చేస్తూ, ఆయన స్మారకార్థం నిర్మించిన స్థూపావిష్కరణ, బహిరంగ సభ ఈనెల




15వ తారీఖున ఉంటుందని, ప్రజలు, కార్మిక వర్గం జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య నర్సింగ్, ఎట్టి నరసింహారావు, బోడా మంచ, నోముల భానుచందర్, తోటకూరి సతీష్, బాలు, పాల్య శ్రీను, భూక్య రామకోటి, చంద్యా తదితరులు పాల్గొన్నారు.

# కట్టెకోలకు సాహిత్య భాస్కర బిరుదు

- రామదాసు సాహితీ కళా సేవా సంస్థ 2వ వార్షికోత్సవంలో ఘనసత్కారం

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 13:** నగరానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యకు రామదాసు సాహితీ కళా సేవా సంస్థ "సాహిత్య భాస్కర" బిరుదును ప్రధానం చేసింది. సంస్థ రెండవ వార్షికోత్సవాన్ని ఆదివారం హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ కళా సంగీత నాట్యవేదిక ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. దూత రామ కోటేశ్వరరావు రచించిన మూడు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించి కవులను సత్కరించింది గత కొన్నేళ్లుగా సాహిత్య రంగంలో కట్టెకోల చేస్తున్న కృషిని సంస్థ గుర్తించింది సామాజిక స్పృహతో ప్రజలను చైతన్యవంతం చేసే విధంగా వచన కవిత్వంతో పాటు గజల్స్, రుబాయిలు, మధురిమలు, సప్తపదులు, మణిపూసలు, నానీలు లాంటి అనేక ప్రక్రియలలో కవితలు రాస్తూ సాహిత్య రంగంలో విశేషమైన కృషి చేస్తున్న కట్టెకోల చిన నరసయ్యను



"సాహిత్య భాస్కర" బిరుదును ప్రధానం చేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. దూత రామ కోటేశ్వరరావు సభా వేదికపై ప్రకటించారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి సాహిత్య భాస్కర బిరుదును ప్రధానం చేసి మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ ముఖ్య అతిథి డాక్టర్ రాజగోపాల్, విశిష్ట అతిథులు నగర ట్రాఫిక్ అడిషనల్ డిసిపి తేజావత్ రామదాసు, డా. రాధా కుసుమ కట్టెకోలను అభినందించారు

# సీనియర్ జర్నలిస్టు నాగరాజుకు బండి రమేష్ ఘన నివాళి



**కూకట్‌పల్లి, ఏప్రియల్ 13, నవభూమి ప్రతినిధి :** కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నాగరాజు అనారోగ్యంతో శనివారం రాత్రి పరమపదించారు. ఈ విషయం తెలిసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆదివారం నిజాంపేట రోడ్‌లోని ఆయన నివాసానికి వెళ్లి నాగరాజు మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, నాగరాజు జర్నలిజం వృత్తిలో గత 40 ఏళ్లుగా అపారమైన నిబద్ధతతో సేవలందించారని, పత్రికా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్‌బిహెచ్ హౌసింగ్ కాలనీ ఎన్నికలు

## ఘన విజయం సాధించిన విజయ్ కుమార్ ప్యానెల్





**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయక నగర్ డివిజన్ లోగల నవ భారత్ హౌసింగ్ కాలనీ ఎన్నికలు ఆదివారం ఉత్కంఠ భరితంగా జరిగాయి. బ్యాలెట్ సిస్టం లో జరిగిన ఎన్నికల్లో కాలనీవాసులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగిన పోలింగ్, అనంతరం ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి కాలనీ అధ్యక్షుడి పదవికి పోటీలో ఉన్న ఎల్లయ్య యాదవ్, విజయ్ కుమార్ ల మధ్య హెూరాహెూరీ పోటీ కొనసాగింది. నువ్వా నేనా అన్నట్లుగా క్షణం క్షణం ఉత్కంఠ భరితంగా జరిగిన ఓట్ల లెక్కింపు ముగిసేసరికి జి ఆర్ విజయ్ కుమార్ కు 80 ఓట్లు వచ్చాయి. తన సమీప ప్రత్యర్థి అభ్యర్థి అయిన ఎల్లయ్య యాదవ్ కు 77 ఓట్లు పోలయ్యాయి. మూడు ఓట్ల తేడాతో జి ఆర్ విజయ్ కుమార్ విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. కాలనీ ప్రధాన కార్యదర్శిగా బీ బాలాజీ కోశాధికారిగా ప్రతాపం కూడా ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎన్ బి హెచ్ కాలనీ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన జి ఆర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం కాలనీ వాసులంతా ఎన్నికల్లో పాల్గొని ఓటు వేసిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో అందరినీ కలుపుకొని అభివృద్ధి కోసం కృషి చేస్తామని విజయ్ కుమార్ స్పష్టం చేశారు

# ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే విశ్వరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- 134వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి
- సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు















**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 13 :** ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్ట్ పిలుపునిచ్చారు . ఆదివారం లోతుకుంటలో 110 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్నారు . ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 14 ఏప్రిల్ న నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు . అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయవలసిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో జ్ఞానమాల కమిటీ సభ్యులు పులి అనంతరాజ్, పురం కన్నయ్య లు పాల్గొన్నారు .

**కౌకూర్‌లో 54 వ వారం జ్ఞానమాల**

ఆదివారం మచ్చ బొల్లారం133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై జనసేన ఫైట్ ఫోర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 54 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మహిళా అంబేద్కర్ వాదులు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. జి నాగమణి. మహనీయులకు పూలమాలలు వేయగా. సీనియర్ అంబేద్కర్ వాదులు స్టీరింగ్ కమిటీ సభ్యులు జి పి శ్యామ్ రావు. డి ఎం శ్యామ్ రావు .కోకట్ల రమేష్. దళితరత్న పోతరాజు శ్రీనివాస్.( జేబీఎస్) ఉపాధ్యక్షులు గుమ్మడి బాల్ నరసింహ. ట్రెజరర్ మేకల రమేష్. పి.బి రాజు. బత్తుల దుర్గ దాస్. తుమ్మల నర్సింగరావు. శ్రవన్. పిఎస్ దత్తస్వరూప్. అంబేద్కర్ భవన కమిటీ సభ్యులు జి ప్రభాకర్. కే జగదీశ్వర్. జి బంగారి రాజు.

డి శివ కుమార్.. చింటూ. మొదలగు వారు పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులర్పించారు.

**తార్నాక చింతల్ బస్తి లో 198 వ వారం జ్ఞానమాల**

గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞాన పూలమాల వేసినారు సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురుష్కరించుకొని విజయవంతం చేయాలని బస్తీ పెద్దలు నిర్ణయించినారు 198వ జ్ఞానమాల ఆదివారం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారుఎం రాజయ్య టి హరిబాబు టి లక్ష్మణ్ టి లక్ష్మణ్

ఎండి అప్సర్ బై ఈ మల్లేష్ గూడా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

**మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలో 187 వ వారం జ్ఞానమాల**

మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలో ప్రభు ద్ధ భారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో 187 వ వారం జ్ఞానమాల నిర్వహించారు . కార్యక్రమంలో సీనియర్ బహుజన నాయకుడు రాజయ్య, దుర్గాప్రసాద్ , రాజారావు, కొలిపాక రామ్మోహన్ , ప్రసాద్, నాయక్, జస్వంత్ , లక్ష్మయ్యులు పాల్గొన్నారు

**యాప్రాల్‌లో**

అల్వాల్ సర్కిల్ పరిధిలోని యాప్రాల్ 68వ వారం జ్ఞానవాలను ఘనంగా నిర్వహించారు . మహిళలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

**హైదరాబాద్ పోచమ్మ బస్తీలో జ్ఞానమాల కార్యక్రమం**

హైదరాబాద్ పోచమ్మ బస్సులు టీఎన్జీవో నాయకుడు కేఆర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వరూపం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . కార్యక్రమంలో రవీందర్, వెంకట్, గిరి, నవనీత్ , మిట్టు , మహేష్ గౌడ్, శీను, వీర ఇతరులు పాల్గొన్నారు .

# పాల్వంచ పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ పదవి

- స్థానిక గిరిజనులతో భర్తీ చెయ్యాలి
- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:**-పాల్వంచ మండలం కేశ్వాపురం - జగన్నాధపురం గ్రామంలో సేవాలాల్ సేన సమావేశం ఆదివారం మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ పదవిని గిరిజనేతరులకు ప్రభుత్వ అధికారులు కట్టబెడుతున్నారని అన్నారు. గిరిజన ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తున్నరని అన్నారు. గిరిజనులకు దక్కాల్సిన పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ పదవిని గిరిజనేతరులకు కట్టబెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీ చట్టాల ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలో చైర్మన్ పదవులు అన్నీ కూడా గిరిజనులతో భర్తీ చేయాలని ఏజెన్సీ చట్టాలలో ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ కొంతమంది అధికారులు డబ్బుకు లాలూచీపడి గిరిజనులకు దక్కాల్సిన పదవులను గిరిజనేతరులకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇలా గిరిజన చట్టాల ద్వారా గిరిజనేతరులులాభం పొందుతూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ చట్టాలను పట్టించుకోవాల్సిన అధికారులు ఎవరూ కూడా నోరు మెదపకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. గిరిజనులకు దక్కాల్సిన పదవిని గిరిజనేతురులకు కట్టబెట్టిన అధికారులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అందరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.1/70 యాక్ట్, పీసా చట్టాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ( పిఓ )ఏజెన్సీ ప్రాంతాలలో చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అగ్రవర్ణాలతో కూడిన పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పదవిని రద్దు చేయాలని అన్నారు

# లిఫ్టు మీద పడి ఒకరు మృతి





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 13:(నవభూమి ప్రతినిధి)** సూరారం శ్రీకృష్ణ నగర్ శ్రీ సాయి మణికంఠ రెసిడెన్సి,లిఫ్టు మీదపడింది డాక్టర్ అక్బర్ పాటిల్ వయసు 39, అక్కడికక్కడే మృతి చెందాడు. పిల్లలు ఆడుతూ బంతి లిఫ్ట్ గోతిలో పడడంతో తీయడానికి వెళ్లిన అక్బర్ పటేల్ .అదే సమయంలో లిఫ్ట్ వెయిట్ తలపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందిన అక్బర్ .కేసు నమోదు చేసుకొని దర్యాప్తు దర్యాప్తు చేస్తున్న సూరారం పోలీసులు

# కోకాపేటలో ముదిరాజ్ భవన్‌ను నిర్మిస్తా

## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**సికింద్రాబాద్ - ఏప్రిల్ 13:(నవభూమి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం నుండి ముదిరాజ్ కార్పొరేషన్ కు వచ్చే ప్రతి పైసా ముదిరాజ్ పేద బిడ్డలకే అందిస్తానని ముదిరాజ్ కార్పొరేటర్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ టివోలీ గార్డెన్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిందని...మన ముదిరాజ్ లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఒక ప్లాట్ ఫామ్ ను ఏర్పాటుచేసిందన్నారు. ఈ ప్లాట్ ఫామ్ ను ప్రతి ముదిరాజ్ బిడ్డ వినియోగించుకొని ఆర్థికంగా,సామాజికంగా ఎదిగాలన్నారు.కోకాపేట లో 5 ఎకరాల స్థలం ఉందని ఆ స్థలంలో ముదిరాజ్ భవన్ నుకట్టిస్తాననిఆయనవెల్లడించారు.పార్టీలకతీతంగా ముదిరాజ్ నాయకులంతా ఏకమై ముదిరాజు కులస్తులను ఆర్థికంగా ఎదిగే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ విషయంలో ముదిరాజ్ జర్నలిస్టులు సహకరించి రాష్ట్రంలో ఉన్న పేద ముదిరాజ్ బిడ్డలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.గత పాలకులు ముదిరాజ్ కులస్తులను విభజించి పాలించారని... అందుకే మనమంతా వెనుక పడ్డామన్నారు.అనంతరం జర్నలిస్టు సంఘం నాయకులు చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు బలరాం,రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు చింతల నీలకంఠం,ప్రధాన కార్యదర్శి బోయిన శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గడ్డమీద శ్రీశైలం, గోనెల కుమార్,ఇండస్ట్రీ అధ్యక్షుడు ప్రభాకర్,అడ్వకేట్ ముదిరాజ్ సంఘం వినోద్ కుమార్,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుగ్రీవుడు,రాష్ట్రం ముదిరాజ్ జర్నలిస్టు సంఘంనాయకులు సతీష్, శివ, మల్లికార్జున్ ,భూమయ్య, శివన్న, హరికుమార్, చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జడ్జి దంపతులు

**ఏర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 13 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నూజివీడు స్పెషల్ కోర్ట్ జడ్జి వి కృష్ణమూర్తి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు.వారికి ఆలయ అర్చకులు దేవాలయ సాంప్రదాయం ప్రకారంస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మహా మండపంలో జడ్జి దంపతులకు వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రములు, తీర్థప్రసాద ములనుఅందించారు. ఈకార్యక్రమములో ఆలయప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ, ఉపప్రధాన అర్చకులు మురళీ మోహన్ శర్మ, వెంకటరమణ, విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,తదితర అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాంపేటలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

## ■ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 13:(నవభూమి ప్రతినిధి)** భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఏప్రిల్ 13 నుండి 25 తేదీ వరకు వివిధ కార్యక్రమాలనీ చేపట్టడం జరిగుంతుందన్నారు. ఇందులో భాగంగా ఈరోజు నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో భాజపా రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి గారు ముఖ్యఅతిథిగాలి నిజాంపేటలోని అంబేద్కర్ విగ్రహాన్ని మంచినీటితో మరియు పాలతో శుద్ధి చేసి ప్రమిదలతో దీపాలను వెలిగించి పూలమాలను వేయడం జరిగింది ఈ సందర్భంగా కొల్లి మాధవి గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అలాగే భారత రాజ్యాంగాన్ని కాలరాశి దేశంలో ఎమర్జెన్సీ విధించడమే కాకుండా వివిధ సందర్భాలలో రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించిన కాంగ్రెస్ ఈరోజు రాజ్యాంగాన్ని కాపాడుతున్నామని చెప్పడం విడ్డూరమని అని కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం అంబేద్కర్ గారి ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందని తెలియజేశారు



ఈ కార్యక్రమంలో ఎస్సీ మూర్ఛ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సీనియర్ నాయకురాలు శిల్పారెడ్డి, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, సుమన్ రావు, రచ్చ చక్రధర్ ,శ్రీనివాస్ గుప్తా, సచిన్, ప్రసాద్ కూన ,వెంకటేష్ ముదిరాజ్, ఉదయ్, సాయికిరణ్, సంతోష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలి

## ■ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్




**కూకట్ పల్లి, ఏప్రియల్ 13, నవభూమి ప్రతినిధి :** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. బాలనగర్ నవజీవన్‌నగర్‌లోని స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఇంటర్ స్కూల్ వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి ప్రతి రోజూ అప్డేట్ అవుతూ ముందుకు సాగాలని, లేదంటే పోటీ ప్రపంచంలో వెనుకపడిపోతారని చెప్పారు. చదువు జీవితంలో గొప్ప ఆయుధమని, దాన్ని ఎవరూ దొంగలించలేరని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని తామే తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, లక్ష్మయ్య, రామ్మోహన్, అస్లాం, శివ చౌదరి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నడుస్తున్న

# శ్రీ చైతన్య ఇంటర్ కాలేజీ మూసివేత

## ■ అనుమతి లేకుండా నడిపిస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్




**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 13:(నవభూమి ప్రతినిధి)-** మేడ్చల్ జిల్లా బాచ్చుపల్లి సింహపురి కాలనీలో అనుమతి లేకుండా సంవత్సరాలుగా నడుస్తున్న శ్రీ చైతన్య ఇంటర్ కాలేజీని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మూసివేయడం జరిగింది. ఈ కళాశాల తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు టిఎస్ఐబిఐఇ నుండి గుర్తింపు పొందకుండా, ఇతర అనుమతితో నకిలీగా తరగతులు నిర్వహిస్తూ వస్తోంది. విద్యార్థుల హక్కులను ఉల్లంఘిస్తూ సాగుతున్న ఈ అక్రమాన్నిఎస్ఎఫ్ఐతీవ్రంగానిరసించింది.ఈ అంశంపై పలుమార్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఓకు ఫిర్యాదు చేసినా, ఆయన నుండి ఎటువంటి స్పందన రాలేదు. ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోంది. అంతేకాకుండా, వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ చాలాచోట్ల కళాశాలలు తరగతులు నిర్వహించడం విద్యార్థుల హక్కులను దెబ్బతీసే చర్యగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ, అనుమతిలేని కాలేజీలు, వేసవి తరగతుల పేరుతో నిబంధనలు అతిక్రమిస్తున్న విద్యా సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే, ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుంది" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బు, సంయుక్త కార్యదర్శి భగత్, జిల్లా కమిటీ సభ్యులు నందేశ్వర్, ప్రణ్య తదితరులు పాల్గొన్నారు

–

# వక్ బోర్డ్ బిల్లు వెంటనే మోడీ వాపస్ తీసుకోవాలి

## ఈ దేశం మోడీ జాగీర్ కాష్ట్రఅఈ దేశం అందరిదీ: మైనార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 13:(నవభూమి ప్రతినిధి)-** జగద్గిరిగుట్టలో ముస్లిం మైనార్టీల సమావేశం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మోడీ సర్కార్ ఆర్ఎస్ఎస్ విధానాలకు అనుకూలంగా భారతదేశంలో ఉన్న మైనార్టీ మతాలపై దాడి చేయనికి చూస్తుందని వక్ బోర్డు భూములను స్వాధీనం చేసుకోవాలని చూస్తుందని దీనిపై ముస్లింల ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు భారతదేశం మోడీ జాకీర్ కాదని ఈ దేశం కోసం ముస్లింలు హిందువులు సిక్కులు క్రైస్తవులు సర్వ మతాలవారు స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏంజనార్ధ అక్బర్ హుస్సేన్ సయ్యద్ అన్వర్ సల్మాన్ పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. మరియు అన్నప్రా శనలు, వాహన పూజలు,తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం,చీరలు, కనుములు,తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములనుస్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం సిబ్బంది, పర్యవేక్షించారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.





# లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో కాన్వొకేషన్ డే వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 13, 2025 -(నవభూమి ప్రతినిధి)-** లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో UKG 5వ తరగతి విద్యార్థుల విజయాలను ఘనంగా సన్మానిస్తూ, కాన్వొకేషన్ డేను ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, గురువులు, విద్యార్థులు పాల్గొని శుభరూపంగా జరిపారు.గత 20 ఏళ్లుగా లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, విద్యార్థుల విద్యా ప్రగతిని గుర్తించి, మైలురాళ్లను స్మరించుకునే ఉద్దేశ్యంతో UKG, 5వ తరగతి 10వ తరగతుల కోసం ప్రత్యేకంగా కాన్వొకేషన్ వేడుకలను నిర్వహిస్తున్నాయి. ఇవి కేవలం సర్టిఫికెట్ల ప్రక్రియ కాకుండా, విద్యార్థులు తమ Foundation Yearly Program (FYP), Primary Yearly Program (PYP), High School Program (HYP%)లో ప్రదర్శించిన ప్రతిభను, నేర్చుకున్న పాఠాలను, వ్యక్తిగత అభివృద్ధిని ప్రదర్శించే వేదికగా నిలుస్తున్నాయి.

ఈ సంవత్సరం వేడుకలు మరింత ప్రత్యేకంగా సాగాయి. 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు 10వ తరగతి బోర్డు పరీక్షలు (మార్చి 2025) రాసి అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ముఖ్యంగా 5వ తరగతి విద్యార్థులు 85%కి పైగా మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు ఆశ్చర్యానికి గురయ్యారు. అలాగే 1వ, 2వ, 3వ తరగతుల విద్యార్థులు కూడా 10వ తరగతి స్థాయి ప్రశ్నలను సాహసంగా రాశారు, ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని చాటుతుంది.

ఇది మొత్తం **LRSW (Listening, Reading, Speaking, Writing)** స్కిల్ డెవలప్‌మెంట్ పథకానికి భాగం, ఇది లోటస్ లాప్ పాఠశాలలో అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. దేశవ్యాప్తంగా 8వ తరగతి విద్యార్థులు 6వ తరగతి పాఠ్యపుస్తకాలను చదవలేకపోతున్నారని నివేదికలు చెబుతుండగా, లోటస్ లాప్ విద్యార్థులు దీనికి భిన్నంగా, ముందంజలో నిలుస్తున్నారు. 1వ 2వ తరగతి విద్యార్థులు 3వ తరగతి నుండి 6వ తరగతి వరకు ఉన్న పాఠాలను అవలీలగా చదువుతున్నారు. 5వ తరగతి విద్యార్థులు విజయవంతంగా 10వ తరగతి పరీక్షలను రాశారు ం ఇది భారత విద్యావ్యవస్థలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది.

ఈ ప్రోగ్రామ్‌లో దిల్‌సుఖ్‌నగర్ బోడుప్పల్ బ్రాంచుల నుండి 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొని విశేష ప్రతిభను కనబరిచారు. ఫలితంగా స్కూల్ వారు విద్యార్థులను డిస్టింక్షన్లు, సర్టిఫికెట్లు మరియు పురస్కారాలతో సన్మానించారు.

టీం తరఫున మా గురువులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. వారు విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఒక్క సంవత్సరంగా అనుభవపూర్వకంగా కృషి చేశారు. తల్లిదండ్రులకూ మా కృతజ్ఞతలు ం వారు చూపిన విశ్వాసం, సహకారం మాకు నూతనోత్సాహాన్ని ఇచ్చింది.

తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, నేషనల్ అడ్వైజర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన నాయకత్వం, విజన్ వల్లే ఈ విధంగా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు సాధ్యమయ్యాయి.

అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన డైరెక్టర్ శ్రీమతి కోమటిరెడ్డి మంజుల రాణి , వైస్ ప్రిన్సిపాల్ మాధవి సంగీ, %ఫ్రీ% ఇన్‌ఛార్జ్ జ్యోతి బహాజ్ , ఇన్‌ఛార్జ్ నందినీ టీచర్ గాయత్రి, 5వ తరగతి టీచర్ విజయలక్ష్మి, మిస్టర్ సలాం సర్, ఇంగ్లీష్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కౌసల్య , ఇంగ్లీష్ టీచర్లు టీ మాధవి, తేజస్విని, అడ్మిన్ బొబ్బలి స్వాతి రెడ్డి, ఎస్ వాణి , బి శ్రీవాణి వాంజా, వై విజయలక్ష్మి, రేఖ అగర్వాల్, గణేష్ పెట్ అందరికీ మనఃపూర్వక ధన్యవాదాలు.మనమంతా కలిసి నూతన యుగాన్ని నిర్మిస్తున్నాం ం నేర్చుకోవడం, ఆత్మవిశ్వాసం విద్యా శక్తివంతీకరణలో మనం కృషి చేద్దామని గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు.












